ఫోన్ రింగవుతుండటంతో చదువుతున్న మ్యాగజైన్ పక్కన పడేసి ఫోన్ అందుకొని ''అమ్మా పిన్ని ఫోన్'' తల్లితో చెప్పి ఫోన్ లిఫ్ట్ చేసింది స్రవంతి. అవతల స్రవంతి పిన్ని లక్ష్మి చెప్పిందంతా వింటూ ''ఎప్పుడు, ఎలా?'' అని మాత్రమే అనగలిగింది ఏడుస్తూ.

అంతలో స్రవంతి వాళ్ళ అమ్మ సువర్చల వచ్చి ఏడుస్తున్న కూతుర్ని చూసి కంగారుగా ఆమె చేతిలో ఫోన్ అందుకొని చెల్లెలు చెప్పింది విని గొల్లుమంది. నిమిషంలో ఆ ఇల్లు శోకసముద్రంలో మునిగిపోయింది. దానికి కారణం సువర్చల వాళ్ళ అమ్మ తగిలింది.

రాజు తరచుగా అనారోగ్యానికి గురయ్యేవాడు. మొదట్లో మామూలు నీరసమే అని పట్టించుకోకపోయినా రోజురోజుకు ఆరోగ్యం క్షీణించడంతో హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు. రాజుకు రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని, ఇక ఎంతో కాలం బ్రతకడని డాక్టర్ చెప్పిన మాటలకు రాజుతోపాటు అతని కుటుంబం కూడా ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.

అందరికి తలలో నాలుకలా వుండే రాజుని బ్రతికించాలని అతని కుటుంబమే కాదు, ఊరు ఊరంతా ప్రయత్నించినా వాళ్ళ ప్రయత్నం ఫలించింది కాదు.

కడెం శ్రీలక్ష్మి ప్రశాంతి

# మరణసందేశం

తాయారమ్మ చనిపోవడమే. ఆ విషయమే లక్ష్మి ఫోన్ చేసి చెప్పింది.

తాయారమ్మకు ముగ్గురు కూతుళ్ళు, ఒక కొడుకు. భర్త రంగారావు చిన్నపాటి పళ్ళవ్యాపారం చేస్తూ వచ్చిన దాంతో గుట్టుగా సంసారాన్ని నెట్టుకొచ్చేవాడు. అలా వ్యాపారంలో కూడబెట్టిన డబ్బుతో గొప్ప గొప్ప సంబంధాలు కూతుళ్ళకు తేలేకపోయినా ఉన్నంతలో తమ స్థాయికి తగ్గట్టు భార్యను పోషించే సమర్థత ఉన్న వారిని తెచ్చి వివాహాలు జరిపించి, అత్తవారింటికి పంపి తమ బాధ్యత తీరిందనిపించుకున్నారు.

కొడుకు రాజును కూడా మగపిల్లాడు, వృద్ధాప్యంలో తమకు ఆసరా అవుతాడని తమ స్థాయికి మించి చదివించారు. రాజుకూడా తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేయకుండా కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించాడు. ఉన్నదాంట్లో తృప్తిగా బ్రతుకుతున్న తాయారమ్మ కుటుంబానికి పెద్ద దెబ్బే రాజు ఈ లోకాన్ని విడిచి వెళ్ళిపోయాడు.

కొడుకు చనిపోయాక తాయారమ్మను, ఆమె భర్తను ముగ్గురు కూతుళ్ళు తమ దగ్గరికి వచ్చెయ్యమన్నారు. దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వాళ్ళకు వాళ్ళు బతకడమే కష్టంగా వుంది. అలాంటిది వృద్ధులైన తల్లిదండ్రుల్ని పెంచడం శక్తికి మించిన భారమని తెలిసినా తల్లిదండ్రులపై గల ప్రేమానురాగాలు వారితో అలా అనిపించాయి.

రంగారావుగారు మాత్రం కూతుళ్ళ ప్రతిపాదనకుససేమిరా ఒప్పుకోలేదు. ఆడపిల్లల సొమ్ము తినడం ధర్మంకాదని, శక్తివుంటే కూతుళ్ళకు పెట్టాలే కాని వారి సొమ్ము ఆశించకూడదని కూతుళ్ళకు నచ్చ చెప్పి వారి ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించాడు. కొడుకు పోయిన బెంగతో ఆర్నెల్లు తిరక్కుండానే రంగారావు చనిపోయాడు. తాయారమ్మ కూతుళ్ళ ఇంటికి చేరాల్సి వచ్చింది.

స్రవంతి కుటుంబమంతా హడావిడిగా బయల్దే

రారు రాజమండ్రి. తల్లిని చివరిచూపు చూడటంకోసం. త్రాచుపాములా వున్న తారురోడ్డు మీద బస్ ముందుకు దూసుకుపోతుంటే స్రవంతి ఆలోచనలు మాత్రం గతంలోకి జారుకున్నాయి.

స్రవంతి మామయ్య, తాతయ్య చనిపోవడంతో ఒంటరిదైన తాయారమ్మ తప్పనిసరి పరిస్థితుల్లో కూతుళ్ళ పంచకు చేరాల్సొచ్చింది. ఒక మనిషిని భరించడానిక్కూడా ఆర్థికంగానూ, అత్తింటివారివైపు నుంచి సానుకూలంగా లేకపోవడంతో తాయారమ్మ తన కూతుళ్ళ దగ్గర తలొక నాలుగు నెలలు వుండాలని నిర్ణయం జరిగింది.

మొదటి నాలుగేసి నెలలు కూతుళ్ళ ఇళ్ళలో హాయిగానే గడిచాయి. కొత్తకావడంతో అల్లుళ్ళు కూడా అత్తగార్ని బాగానే చూసుకున్నారు. అలా ఒక సంవత్సరం గడిచాక ప్రారంభమయ్యాయి కష్టాలు తాయారమ్మకు, ఆమె కూతుళ్ళకు.

అల్లుళ్ళు చివరకు మనుమలు కూడా ఆమెను పట్టించుకోవడం మానేసారు. ప్రేమగా పలకరించేవారు లేక, ఆప్యాయంగా అక్కున చేర్చుకునే వారు కరువై ఆమె అనుభవించిన వేదనను స్రవంతి ఎప్పటికీ మర్చిపోలేదు. తాయారమ్మ పరిస్థితి ఇలావుంటే ఆమె కూతుళ్ళ దుఃస్థితి మరోలా వుండేది.

''మీ అమ్మను మేం పెంచలేమం''టూ అల్లుళ్ళ దగ్గర్నుంచి సాధింపులు రోజు రోజుకు ఎక్కువయ్యేవి. అమ్మమ్మ విషయంలో స్రవంతి అమ్మకి, నాన్నకి జరిగే గొడవల్లో వాళ్ళ అమ్మ ఎంతగానో నలిగిపోయేది. భర్తకు సర్దిచెప్పలేక, తల్లిని సమర్థించలేక, దాదాపు మిగతా వాళ్ళ పరిస్థితి కూడా ఇలాగే వుండేది.

ఒకసారి స్రవంతి రెండో బాబాయి రమేష్ వచ్చాడు. మొదట తమను చూడటానికే వచ్చాడని అనుకున్నారంతా. తర్వాత తెలిసింది భార్య ప్రభతో గొడవపడి వచ్చాడని. ''ఆ ముసలావిడను భరించడం నావల్ల కాదు వదినా. మీ అమ్మారి విషయంలో గొడవ జరగని రోజంటూ లేదు మా ఇద్దరికి. ఎప్పుడూ ఆవిడనే సమర్థిస్తుంది. ఇకమీదటైనా నాకనుకూలంగా వుంటూ, నేను చెప్పినట్టు నడుచుకోమని చెప్పండి. లేకపోతే మీ చెల్లెలితో సంసారం చేయడం నావల్ల కాదు'' తెగేసి చెప్పాడు రమేష్.

సువర్చల మరిదికి ఎలాగోలా నచ్చెప్పింది. అక్కడే వున్న స్రవంతికి వాళ్ళ బాబాయి మాటలకు ఆశ్చర్యం వేసింది. మామయ్య బ్రతికున్న రోజుల్లో నెలకొకసారైనా అమ్మమ్మ వాళ్ళింటికొచ్చి తనకు కావల్సినవన్నీ దగ్గరుండి పిల్లలచేత అడిగించి మరీ తీసుకెళ్ళేవాడు. అలాంటిది ఆమెకిప్పుడు కష్టం వస్తే ఆదరించడానికి మనసు రావడంలేదు. ఏం మనుషులు. మనిషి బావున్నంతకాలం బెల్లంచుట్టూ చీమల్లా మూగుతారు. అదే మనిషి కష్టంలో వుంటే మాత్రం మొహం చాటేస్తారు. మిగతా ఇద్దరల్లుళ్ళు ఇందుకు మినహాయింపు కాదు.

మూడో అల్లుడు రాము తన భార్య లక్ష్మితో ఫోన్

## అనివార్యం

బ్రతుకు చివర్న నిలబడి
ఆలోచనా శిశువుల్ని
గొంతు నులిమేస్తుంటే
విచక్షణ విలపిస్తుంది
విస్మయం మిన్నకుంటుంది
కారణం చిన్నదే కావచ్చు
కఠినం కాదు..
ఆలోచన పెద్దదే
కాని - ఆఖరుదే అవ్వొచ్చు
కాలానికి - కలవరింతకు
మౌనానికి - మాటలకు మధ్య
ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతున్నప్పుడు
అనుకోని ఆహ్వానం
అలవోకగా మనల్ని లొంగదీసుకుంటుంది
ఏదో చెయ్యాలనిపించినా
గుండెల్ని పిండేసే విషాదం
ప్రత్యక్షమవుతుంది
ప్రతికూల పరిస్థితుల్లో
'మరణం' అనివార్యం

**రేపాక రఘునందన్**

చేయించి ''అమ్మను చూడ్డం మావల్ల కాదు. మా అత్త గారు, ఆయన ఒప్పుకోవడంలేదు. ఎలాగోలా మీ దగ్గరే వుంచుకోండని'' చెప్పించాడు.

''రమేష్, రాము చూడు ఎంత తెలివిగా తప్పించు కున్నారో, వాళ్ళ మాటలకు అర్థమేమిటి? ఇకమీదట

## తేనెలొలికే! తెలుగు!!

ఆదికవి నన్నయ్య
తీర్చిదిద్దిన తెలుగు
తిక్కన్న కలంలో
విందు చేసిన తెలుగు
శ్రీనాథుడు సీసాలో
తీర్థమాడిన తెలుగు
పోతన్న భక్తిలో
ముక్తినొందిన తెలుగు
అన్నమయ్య పదములో
అందమొలకిన తెలుగు
త్యాగయ్యగానాన
పరవశించిన తెలుగు
వేమన్న
నీతిచెప్పిన తెలుగు
గురజాడ జాడలో
ప్రగతిగాంచిన తెలుగు
శ్రీశ్రీ కవితలో
కదం తొక్కిన తెలుగు
దేశభాషలందు
లెస్సయిన మన తెలుగు
తేనెలొలికే మన తెలుగు!

శ్రీ కాళహస్తి వెంకట శేషగిరిరావు

మీ అమ్మ బాధ్యత మన నెత్తినపడేద్దామనేగా. జీవితాం తం మీ అమ్మను భరించడం నావల్లకాదు. నువ్వేం చెబుతావో నాకు తెలీదు. తక్షణం నా ఇంట్లోంచి పొమ్మను. ఆవిడ వెళ్ళకపోతే నేనే వెళ్ళిపోతా. తర్వాత నీ ఇష్టం'' స్రవంతి తంట్రి వార్నింగ్ ఇచ్చాడు.

''అలా గట్టిగా అరవకండి. అమ్మ వింటే బాధపడు తుంది'' సువర్చల అర్థింపు.

''వింటే విననీ. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని నా ఇల్లు వదిలి వెళ్ళిపోతుంది మంచి గొడ్డుకో దెబ్బ. మంచి మనిషికో మాట. ఈవిడకి ఎన్నిసార్లు చెప్పినా బుద్ధి రాదు'' ఏ అల్లుడూ అత్తగార్ని అనకూడని మాటలు అనేశాడు.

ఓ అత్తగారు అల్లుడి చేత పడకూడని మాటలు పడిన తాయారమ్మ మనసు తల్లడిల్లిపోయింది. ''భగ వంతుడా! ఇంకా నన్ను ఈ భూమ్మీద ఎందుకుంచావ్ తండ్రీ! ఈ కష్టాలు భరించడం నావల్ల కాదు. నన్ను తీసుకుపో'' ఆమె హృదయం మూగగా రోదించింది.

చీత్కారాలు, చీదరింపుల మధ్య ఎనిమిదేళ్ళు గడిచాయి. ఈ ఎనిమిదేళ్ళు ఏ అల్లుడితో ఏ మాట పడాల్సి వస్తుందోనని క్షణమొక యుగంగా గడిపింది తాయారమ్మ. మనోవ్యథ, అనారోగ్యం ఆమె శరీరాన్ని పూర్తిగా గుల్ల చేశాయి. సమయం చూసుకొని కూతుళ్ళ దగ్గర తన మనసులో మాట బయటపెట్టింది.

''నా ఒంట్లో ఓపిక రోజురోజుకు సన్నగిల్లుతుంది. వయసా మీదపడుతుంది. మీ ముగ్గురిళ్ళకు తిరగడ మన్నది నాకు చేతనయ్యే పనికాదు. ఎవరో ఒకరిదగ్గరే వుంటాను. ఈ అవసానదశలో నామీద కాస్త దయ చూపించడమ్మా'' వేడుకోలుగా అంది.

భర్త బతికున్న రోజుల్లో ఏ కూతురింట్లోనూ ఒక రోజు కూడా విస్తరి వేసింది లేదు. అంత ఆత్మాభి మానంగల మనిషి పట్టెడన్నం కోసం కూతుళ్ళ దగ్గర చెయ్యి చాచి అర్థించాల్సొస్తుంది. ఆకలి ఆత్మాభిమా నాన్ని, విలువల్ని చంపేసి మనిషి చేత ఎలాంటి పనినైనా చేయిస్తుంది.

''ఇలా అంటున్నామని తప్పుగా అనుకోకమ్మా. మా పరిస్థితులు నీకు తెలియనివి కావు. ఇప్పటికే నీ విష యంలో మా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగు తున్నాయి. మనశ్శాంతి లేకుండా బతుకుతున్నాం. నీ భారం మొత్తం భరించడమన్నది మాలో ఏ ఒక్కరికి అయ్యే పనికాదు. నువ్వు ఉన్నంతకాలం ముగ్గురి దగ్గర వుండటమే ఉత్తమం'' చెప్పటానికి మనసు రాకపోయినా

చెప్పక తప్పింది కాదు ఆ కూతుళ్లకి.

సంసారం ఒక ఊబి. దానిలో దిగేటప్పుడు లోతు తెలియకపోయినా ఒక్కసారి దిగాక అందులో కూరుకు పోవడమే తప్ప బయటపడటం అన్నది జరగదు. అందు లోనూ ఆదాయ రేఖకు దిగువన వున్నవారి పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంటుంది. ఆ కోవకు చెందినవారే తాయారమ్మ కూతుళ్ళు.

అలాంటి తప్పనిసరి పరిస్థితుల్లో రాజమండ్రి బస్సె క్కాల్సొచ్చింది. తాయారమ్మకు, కూతుళ్ళ దగ్గర వంతులవారిగా జీవితాన్ని వెళ్ళదీయడం తప్పింది కాదు. స్రవంతే దగ్గరుండి అమ్మమ్మని పిన్నివాళ్ళింటికి తీసుకెళ్ళిది. ఆటో దిగిన తాయారమ్మను చూడగానే లక్ష్మి మొహం కళతప్పింది. భర్త, అత్తగారి దగ్గర్నుంచి ఎదురయ్యే సాధింపుల్ని తలుచుకొని.

''వచ్చేశారా వదినగారు. ఇంకా రాలేదేంటా అను కుంటున్నాం. మీరు అదృష్టవంతులండి. అందుకేగా తేరగా కూతురింట్లో పడి తింటున్నారు'' అని వాళ్ళ అత్తగారు అక్కడ్నుంచి వెళ్ళిపోయింది. ఇరుగుపొరు గుతో కబుర్లు చెప్పటానికి.

ఆవిడైతే వెళ్ళిపోయింది కానీ ఆవిడ మాట్లాడిన మాటలు మాత్రం స్రవంతి మనసును దాటిపోలేదు. తిరుగు ప్రయాణమైన స్రవంతి దగ్గరకు వెళ్ళింది.

''అమ్మా'' అని పిలిచింది. స్రవంతి అమ్మమ్మను 'అమ్మా' అనే పిలుస్తుంది.

''ఏంటమ్మా'' అంది తాయారమ్మ.

''నువ్వేం బెంగపెట్టుకోకు. నా చదువు ఈ సంవత్స రంతో పూర్తయిపోతుంది. నేను తప్పకుండా ఏదో ఒక ఉద్యోగం చూసుకొని నిన్ను నాతో తీసుకెళతాను. నువ్విక ఎక్కడికి వెళ్ళక్కర్లేదు. నా దగ్గరే వుండిపోదువు''

మనవరాలిమాటలకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి పెద్దావిడకు. మనవరాల్ని ప్రేమతో దగ్గరకు తీసుకుంది.

స్రవంతి అమ్మమ్మ దుస్థితి చూసి బాధపడని రోజు లేదు. తను జాబ్ చూసుకొని ఆమెను తన దగ్గరే వుంచు కోవాలని స్రవంతి ఆశ. ఆ విషయాన్ని ఆమె ఎప్పుడూ అమ్మమ్మ ముందు ప్రస్తావించలేదు. ఈసారెందుకో చెప్పాలనిపించింది.

అలా చెప్పటం వెనుక కష్టాలను పడలేక అమ్మమ్మ ఏదైనా అఘాయిత్యం చేసుకుంటుందేమో అన్న భయం కూడా లేకపోలేదు. ఆమెకు కాస్త భరోసానివ్వడంకోసం స్రవంతి తన మనసులో మాటను అమ్మమ్మకు చెప్పింది. ఊరునుండి తిరిగొచ్చిన స్రవంతి జాబ్‌కి అప్లై చేసింది. ఎలాగైనా అమ్మమ్మను తన దగ్గరే వుంచుకోవాలన్న కృ తనిశ్చయంతో. అంతలోనే అమ్మమ్మ మరణించిందన్న వార్తను ఆమె జీర్ణించుకోలేకపోతుంది. బస్‌స్టాప్ రావడంతో బస్‌కే కాదు స్రవంతి ఆలోచనలకూ బ్రేక్ పడింది.

## రియాల్టీ

ఇలా వచ్చి
అలా నేల రాలిన స్వప్నం
గుండె మదిలోకోయిలయ్యింది
స్వప్నాన్ని మర్చిపోవటం
జీవితసాగరంలో సాధ్యం కాదు
అలా వెళ్ళి
ఇలా కనుమరుగయిన ఆశ
మనసును ఊరిస్తున్న నక్షత్రమయ్యింది
నక్షత్రం వెలుతురు కాదు
జీవితంలో ఈ చీకటి పోదు
ఎలాగో జీవన అరణ్యాన్ని దాటాలని
చెమటోడ్చిన శ్రమ
అంతరంగ అంధకారాన్ని ఆరిపేయలేదు
సూర్యున్ని పిలిచి పిలిచి విసుగొచ్చింది
ఆయన నా ఇంటి ముఖమే చూళ్ళేదు
కలగా వచ్చి
ఇంటి దీపాన్ని ఆరిపేసిన గాలి
జ్ఞాపకాల పుటలలో గండుపిల్లి అయ్యింది
ఊహలలో కాదు నేలమీదే పయనించాను
ఆశకరిగిపోయింది అప్పు మిగిలింది.

సిహెచ్.మధు

కూతుళ్ళు తల్లి శవంమీద పడి ఏడుస్తున్నారు. చివరిసారి అన్నట్టు అమ్మమ్మ మొహాన్ని చేతులతో తనివితీరా నిమురుతుంది వెక్కిళ్ళు పడుతూనే. ఆ మొహంలో మునుపెన్నడూ లేని ప్రశాంతత. 'ఆ ప్రశాంతతకు కారణం కష్టాలనుండి విముక్తి కలిగినందుకేమో' అనిపించింది స్రవంతికి.

''తృప్తిలేని బ్రతుకు బ్రతుకుతున్నామమ్మా. కన్న తల్లి కడుపు నింపని మా అసమర్ధతను తలుచుకొని బాధపడని రోజంటూ లేదు. కళ్ళల్లో పెట్టుకు చూసుకోవాల్సిన తల్లిని వంతులేసుకు పంచుకున్నప్పుడే మేం మానసికంగా చచ్చిపోయాం. నీ ముందు రోధించేది ప్రాణమున్న శవాలు మాత్రమే''

ఆ మాటలు విన్న స్రవంతి ఆలోచనల్లోకి జారుకుంది. అమ్మకి, పిన్నివాళ్ళకు అమ్మమ్మ పట్ల ప్రేమ లేదా? ఉంది. లేనిదల్లా డబ్బే. డబ్బులేనితనమే వాళ్ళు కన్నతల్లితో అంత కఠినంగా ప్రవర్తించేటట్టు చేసింది. ఆ డబ్బులేని తనమే అమ్మమ్మను నరకయాతనకు గురిచేసింది. 'డబ్బు సెడ్డ పాపిష్టిది. అది తల్లిపిల్లల ఆశలు సంపుతాది' అన్న చాసోగారి మాటలు గుర్తొచ్చాయి ఆమెకి.

తాయరమ్మ అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ములు వచ్చారు. ''అయ్యో! అక్కా మమ్మల్నందర్ని వదిలి వెళ్ళిపోయావా? ఎన్ని కష్టాలుపడ్డావే బతికున్నంతకాలం'' చెల్లెలి ఆవేదన.

''కూతుళ్ళ దగ్గర ఎలాగూ సుఖపడిందిలేదు. కనీసం సుఖంగా అన్నా చచ్చిపోయింది. ఇక దాని కష్టాలు తీరినట్టే'' పెద్దన్నయ్య అనుభూతి.

ఎవరికి తోచినట్టు వాళ్ళు తలా ఒకమాట అన్నారు. తాయారమ్మ భర్తపోయాడని తెలిసినా ఆమె పుట్టింటివాళ్ళు చూడ్డానికి రాలేదు సరికదా! మా ఇళ్ళకు తీసుకు రావద్దని నిక్కచ్చిగా చెప్పేశారు. ఆ తర్వాత కూడా ఎక్కడన్నా కనబడితే మాట్లాడటమే తప్ప ఏ ఒక్కరూ ఇంటికి పిలిచి విస్తరి వేసిన పాపాన పోలేదు. అలాంటి వాళ్ళకు అమ్మమ్మ గురించి ఏడ్చే అర్హత ఉందా? అసలిదంతా నిజమైన ప్రేమేనా? నిజమే అయితే అమ్మమ్మ బ్రతికున్నప్పుడేమైంది. నిజంగా ప్రేమే వుంటే ఒక్కరోజైనా ఆవిడను ఆప్యాయంగా దగ్గరకు తీసుకోలేదేం? స్రవంతిలో కదిలే సమాధానంలేని ప్రశ్నలు, మనుషులు చూపించే అభిమానాల్లో వున్న డొల్లతనానికి అంత దుఃఖంలో కూడా ఆమె పెదవులపై వైరాగ్యంతో కూడిన నవ్వొకటి మెరిసి మాయమైంది.

## బాపు బొమ్మ

అసలుసిసలైన తెలుగు పిల్ల
యండమూరి నవలలో
ప్రాణంపోసుకున్న పిల్ల
కొండపల్లి బొమ్మలా కులికేపిల్ల
పుల్లారెడ్డి మిఠాయిలా
నోరూరించె పిల్ల
మెరుస్తున్న సంక్రాంతి
ముగ్గులాంటి పిల్ల
నాగార్జునసాగరంలా పెల్లుబికే
మనసుగల పిల్ల
గోదావరిలా గలగలా నవ్వే పిల్ల
కోనసీమ పరిసరంలా
ఆహ్లాదపరిచే పిల్ల
ధర్మవరం చీరకట్టుకునే పిల్ల
పాపికొండలను ప్రమాణబద్ధంగా
పొందిన పిల్ల
సింగరేణి నిక్షేపాలను
పొందుపరచుకున్న పిల్ల
అరకు వనరులను
కొలవుదీసుకున్న పిల్ల
తణుకు చలికి చెలరేగించె
చెలి ఈ పిల్ల
అవసరానికి అనుగుణంగా
సైబర్ సిటీలో తయారైన సాఫ్ట్‌వేర్ పిల్ల
స్వర్ణాంధ్రంలా వెలుగుతున్న
పదహారాణాల తెలుగు పిల్ల

**సోమ సురేష్**

పదకొండో రోజు కార్యక్రమం పూర్తికావడంతో అందరూ ఎవరింటికి వాళ్ళు వెళ్ళిపోయారు. స్రవంతి కోరుకున్నట్టుగానే ఆమెకి ఉద్యోగం వచ్చింది. ఆమెలో మాత్రం తెలియని అసంతృప్తి. తాయారమ్మ మరణం అంతగా కదిలించిందామెని. స్రవంతిలో అంతర్మధనం మొదలైంది.

"వృద్ధులైన తల్లిదండ్రులు పిల్లల నుంచి కోరుకునేది అష్టైశ్వర్యాలను కాదు. ఆప్యాయతానురాగాలను. కానీ చాలామందికి పిల్లల నుండి ఎదురయ్యేది నిరాదరణే. అందుకు సాక్ష్యాలే రోజురోజుకి పెరిగిపోతున్న వృద్ధాశ్రమాలు. అమ్మా, నాన్నా అడ్రస్ అంటే వృద్ధాశ్రమాలుగా మారిపోయింది. ఎందుకీ దుఃస్థితి ఏర్పడింది? ఎటు పోతున్నాం మనం? ఎంతో అభివృద్ధి సాధించామని ఒకపక్క మురిసిపోతూనే అంతకన్నాముఖ్యమైన మానవతా విలువల్ని వదిలేస్తున్నాం. ఎవరూ లేని అనాథలు కొందరైతే అందరూ వున్న అనాథలు మరికొందరు. అలాంటి వృద్ధుల కోసం ఏదో ఒకటి చేయాలి. ఏం చేయాలి...!!

స్రవంతి ఆలోచనలు ఒక కొలిక్కి వచ్చాయి. ఆత్మ సంతృప్తినిచ్చే మంచి నిర్ణయం తీసుకుంది. ఆమె జీవన శైలిలో ఎంతో మార్పు వచ్చింది. వారమంతా వర్క్‌తో బిజీగా వున్నా ఆదివారం మాత్రం వృద్ధాశ్రమానికి వెళుతుంది. ప్రతినెలా తన సంపాదనలో కొంత మొత్తాన్ని ఆశ్రమానికివ్వడమన్నది ఆమెకెంతో తృప్తినిచ్చే విషయాలు. మొదటిసారి ఆశ్రమానికి వెళ్ళినప్పుడు ఒక్కొక్కరిది ఒక్కో కథ. తల్లిదండ్రుల ఆస్తిని పంచుకొని అనాథలుగా వదిలేసిన వైనం కొందరిదైతే, దేశం వదిలి వెళ్ళిపోయిన కొడుకుల నిరాదరణకు గురైన తల్లిదండ్రులు మరికొందరు. ఇలా ఎందరి కథలో స్రవంతి మనసుని కదిలించి అక్కడి వృద్ధులకు ఆమెని మరింత దగ్గర చేశాయి.

ఆశ్రమంలో వుండే వృద్ధుల్లో నైరాశ్యాన్ని, అసంతృప్తిని పాగొట్టడానికి ఆమె వాళ్ళకు ఏదో ఒక వ్యాపకాన్ని కల్పించాలనుకుంది. అనుకున్నదే తడవుగా ఆలోచనని అమల్లో పెట్టింది. కొందరు బుట్టలల్లడంలో సిద్ధహస్తులైదే, మరికొందరు బొమ్మల తయారీలో... ఇలా ఒక్కొక్కరూ ఒక్కో కళలో ఆరితేరినవారే.

కొందరికి ఏమీ రాకపోయినా పనిచేసే వారికి సాయం చేస్తూ వుంటారు. అందరూ తమ పనుల్లో బిజీగా వుంటూ, కష్టసుఖాలను పంచుకుంటూ ఒకే కుటుంబంలా కలిసిపోయారు. తమ కష్టాల్ని మర్చిపోయి

## భరాగో!

ఇక మాకెవరు
నవ్విస్తారు?
పద ప్రయోగాల
మెలికలు ఎవరు
నేర్పుతారు?
కథ కథనంలా
శిల్పం శిల్పంలా
నడిపిస్తూ
నవ్వుని కురిపించిన
'భరాగో'
ఎందుకయ్యా వెళ్ళిపోయావు??

దూసి హరితశ్రీ

హాయిగా జీవించడానికి మాత్రం స్రవంతి చూపించే ప్రేమానురాగాలే వారికి సంజీవని అయ్యాయి. అక్కడ వుండే ప్రతి ఒక్కరూ స్రవంతిని వాళ్ళ మనుమరాలుగా చూసుకుంటారు.

స్రవంతికీ అంతే! ఇదివరకట్లా అమ్మమ్మ జ్ఞాపకాలు ఆమెని బాధించడంలేదు. ప్రతి వృద్ధురాలిలోనూ ఆమె వాళ్ళ అమ్మమ్మను చూసుకుంటుంది.

చూస్తుండగానే తాయారమ్మ సంవత్సరీకం వచ్చింది. ఈ సంవత్సరకాలంలో స్రవంతి జీవితంలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి.చేస్తున్న వృత్తిలో మంచి స్థాయికి చేరుకుంది. వృద్ధులకు చేస్తున్న సేవ ఆమెకి కొండంత ఆత్మసంతృప్తినిచ్చింది. ఏ వ్యక్తికైనా ఆత్మసంతృప్తిని మించిన ఐశ్వర్యం ఏముంటుంది.

ఆరోజు స్రవంతి కన్నీటితో అమ్మమ్మ ఫోటో ముందు నిల్చుని "అమ్మమ్మా నిన్ను సంతోషంగా చూసుకునే అదృష్టం నాకు లేకపోయినా, అనాథలుగా మారిన ఎంతోమంది వృద్ధులకు నాకు చేతనైనంతలో ఆసరాగా నిలుస్తున్నాను. నేను చేస్తున్న ఈ మంచి పనిని చూసి హర్షిస్తూ... నీ ఆశీర్వచనాలను నాకందిస్తావు కదూ!"

స్రవంతిని ఆశీర్వదిస్తున్నట్టుగా తాయారమ్మ ఫోటోకి అలంకరించిన గులాబీపువ్వొకటి స్రవంతి దోసిలిలోకి జారిపడింది. ■